

ప్రజలకు మ్యానిఫెస్టో కరపత్రం ఇచ్చి ఓటు అభ్యర్థిస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

# సేవకుడిగా పనిచేస్తా..

- ఒక్కసారి ఆశీర్వదించి గెలిపించండి
- బీఆర్‌ఎస్‌తోనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి
- భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు
- వెంకటాపురం (నూ) మండలంలో విస్తృత ప్రచారం

వెంకటాపురం (నూగూరు), నవంబర్ 15 : ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించి గెలిపిస్తే.. నాయకుడిలా కాకుండా సేవకుడిలా పనిచేస్తానని భద్రాచలం బీఆర్‌ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం మండలంలోని కమ్మరిగూడెం, బెస్తగూడెం, దన్వాయిపేట, సూడిబాక, మరికాల, వెంకటాపురం గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. పేదల కోసం పని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, బీఆర్‌ఎస్‌ను నిండు మనుస్సుతో ఆశీర్వదించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు గంపా రాంబాబు, సీనియర్ నాయకుడు గూడవర్తి నర్సింహమూర్తి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ఏ ప్రభుత్వాలు చేయనంతగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే ఈ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పలు పార్టీలకు చెందిన వారు వెంకట్రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రచారంలో ఎంపీపీ చెరుకూరి సతీశ్, సీనియర్ నాయకులు చిడెం రవికుమార్, పిల్లారసెట్టి మురళి, వేల్పూరి లక్ష్మీనారాయణ, ముడుంబా శ్రీనివాస్, అచ్చా నాగేశ్వరావు, జాగర శాంతమూర్తి, శివాజీయాదవ్, పెనుమచ్చ మాధురి, జజ్జరి నారాయణమ్మ, జక్కుల సమ్మయ్య, గడ్డం వివేక్, శంకర్రావు పాల్గొన్నారు.

# సింగరేణికి అండగా కేసీఆర్

- ఉద్యమ నాయకుడితోనే గని కార్మికుల సమస్యలు పరిష్కారం
- సీఎం సహకారంతో డిస్మిస్డ్ కార్మికులకు ఉద్యోగాలు
- వారసత్వ ఉద్యోగాల ఘనత ఆయనదే..
- ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి 1వ గనిపై ఎన్నికల ప్రచారం



సింగరేణి కార్మికుడికి షేక్ హ్యాండ్ ఇచ్చి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 15(నమస్తే తెలంగాణ) : సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తూ కాపాడుకుంటున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లిలోని కేటీకే-1 ఇంక్లైన్ వద్ద టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచారంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీ వెంకట్రావ్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఆది నుంచి అండగా నిలుస్తున్నారని, ఆయన సహకారంతో గని కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. కార్మికులకు 16శాతం ఉన్న లాభాల వాటా కేసీఆర్ 32 శాతానికి పెంచారన్నారు. జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి తీసుకొచ్చారన్నారు. భూపాలపల్లి మరింత అభివృద్ధి చెందాలన్నా.. రైతాంగానికి మేలు జరగాలన్నా.. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్నా ఉద్యమ నాయకుడు కేసీఆర్ అధికారంలో ఉండాలన్నారు. భూపాలపల్లిలో కార్మికులకు డబుల్ బెడ్‌రూం క్వార్టర్లను సీఎం సహకారంతో నిర్మించి ఇచ్చినట్లు చెప్పారు. భూపాలపల్లిలో బొగ్గు గనిలో ప్రమాదం జరిగితే 24గంటలు అక్కడే ఉండి సహాయ సహకారాలు అందించానని, గనిలో గాలి సమస్య వస్తే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేశానన్నారు. చివరికి డిస్మిస్ కార్మికుల సమస్యను సీఎం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించానని గుర్తు చేశారు. మరికొందరికి టెక్నికల్ సమస్యతో పెండింగ్‌లో ఉందని, ఎన్నికల తర్వాత వారికి కూడా న్యాయం చేస్తానన్నారు. భూపాలపల్లిని మున్సిపాలిటీగా మార్చి సింగరేణి కార్మికులకు హెచ్ఆర్ఏ వచ్చేలా చేశానన్నారు. పార్టీలు, యూనియన్లకు అతీతంగా పనిచేశానని ఇది యూనియన్ ఎన్నికలు కావని కార్మికులు గమనించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. సానుభూతితో ఓట్లేస్తే మొదటికే మోసం వస్తుందన్నారు. సమావేశ అనంతరం ఎమ్మెల్యే రమణారెడ్డి గనిపైకి వెళ్లి ప్రతి కార్మికుడిని కలిసి ఓట్లు అభ్యర్థించారు.

### 12వేల ఉద్యోగాలు ఇప్పించాం

*– టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీ వెంకట్రావ్*

కారుణ్య నియామకాల కింద 12వేల ఉద్యోగాలు ఇప్పించామని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీ వెంకట్రావ్ తెలిపారు. 1981 జనవరి 29న వారసత్వ ఉద్యోగాలు సింగరేణిలో ప్రారంభమయ్యాయని, అప్పుడు కార్మికుడి సర్వీసు రెండేళ్లు ఉండగా కొడుకులకు ఉద్యోగాలు పెట్టించే వారని, వాటిని 1998లో ఒక జాతీయ యూనియన్ అగ్రిమెంట్ చేసుకుని వారసత్వపు ఉద్యోగాలను తాకట్టు పెట్టిందన్నారు. రాష్ట్రం వచ్చాక కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అవరోధాలు ఎదురైనా కారుణ్య నియామకాల పేరుతో తిరిగి పునరుద్ధరించారన్నారు. 2018 మార్చి 9న కారుణ్య నియామకాల సర్క్యులర్ రాగా ఇప్పటి వరకు 105 కార్పొరేట్ మెడికల్ బోర్డులు ఏర్పాటు చేసి 12వేల మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించినట్లు చెప్పారు. ఈ ఉద్యోగాలు ఇలాగే కొనసాగాలంటే దమ్మూ ధైర్యం ఉన్న కేసీఆర్ సీఎంగా ఉండాలన్నారు. ఆయన సహకారంతో కోలిండియాలో లేని హక్కులు సాధించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, రఘోత్తంరెడ్డి, చల్ల జక్కిరెడ్డి, నల్లబెల్లి సదానందం, గౌరీపతి శర్మ, రాజిరెడ్డి, రాయిశెట్టి కనకయ్య, కొచ్చర్ల రవి, సాంబయ్య, రాంచందర్, కుమార్, మిరపాల నర్సింగరావు, కొలిపాక నర్సింగరావు పాల్గొన్నారు.

### 5వ గనిలో ప్రచారం

కేటీకే-5 ఇంక్లైన్ గనిలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో కార్మికులను కలిసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ పాల్గొన్నారు.

# మీ బిడ్డల భవిష్యత్ నా బాధ్యత

- కేసీఆర్ ఇచ్చిన పథకాలతో పాటు సొంతంగా సేవ చేస్తా
- మీ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపించండి
- బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



ప్రచారంలో మాట్లాడుతున్న మంథని అభ్యర్థి పుట్ట మధు

మల్హర్, నవంబర్ 15 : ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత నేనే తీసుకుంటానని మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని దబ్బగట్టు, మల్లారం, చిన్నతూండ్ల, శాత్రాజుపల్లి, అడువాలపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో నీరాజనాలు పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, తాను చేసిన సేవలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో మధు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి ఏడాది పేదింటి ఆడ బిడ్డలకు పెండ్లి చేస్తానని, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో ఉండే విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తానన్నారు. గృహలక్ష్మీ పథకం ద్వారా పేదలకు ఇళ్లు మంజూరు చేయించి ప్రభుత్వం ఇచ్చే రూ.3 లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి గొప్పగా ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో పాటు తాను సొంతంగా సేవా కార్యక్రమాలను చేస్తానన్నారు. ఏండ్ల తరబడి అధికారంలో ఉండి గొప్ప గొప్ప పదవులు అనుభవించి తట్టెడు మట్టిపోయని కాంగ్రెస్సోళ్లు ఓట్ల కోసం మళ్లా ఊర్లకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఐదేండ్లలో ఏమీ చేయనోళ్లు మళ్లా ఏం చేస్తరో ఆలోచించాలని ప్రజలను కోరారు. మంథని నియోజకవర్గంలో ఎవరు రాజకీయంగా ఎదిగినా ఆ కుటుంబం కుట్రలు చేస్తుందని, ఈ ప్రాంతానికి చెందిన వెలమలు, రెడ్డిలను రాజకీయంగా అణిచివేసిన చరిత్ర వాళ్లదేనన్నారు. బీసీ బిడ్డగా తాను ఈ స్థాయికి ఎదిగితే అనేక కుట్రలు, అబద్ధాలు, అసత్య ప్రచారాలతో రాజకీయ సమాధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల మనస్సును దోచుకున్న నాయకుడు మల్హార్ రావు అని, ఆయన హయాంలోనే మల్హార్ మండలం అభివృద్ధి చెందిందని, ఆ తర్వార ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ఆయన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతే అభివృద్ధి జరిగిందన్నారు. మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా కాకుండా మీ సేవకుడిగా ఐదేండ్లు సేవ చేస్తానని మధు తెలిపారు. ప్రచారంలో నాయకులు కర్రునాగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్‌రావు, సర్పంచులు గోనె పద్మ, పులిగంటి మమతా నర్సయ్య, విజయా నాగేశ్వర్‌రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీరా సమ్మయ్య, మహిళా మండల అధ్యక్షురాలు చంద్రకళ, గ్రామశాఖ అధ్యక్షులు పులిగంటి రాములు, ఆన్నంనేని మధు, నార రమేశ్, ఆవిర్నేని పురుషోత్తం, నాయకులు కోట రవి, అజ్మీరా బాలాజీ పాల్గొన్నారు.

# గొత్తికోయల పేరు చెప్పి దోచుకున్న సీతక్క

- ఆ సొమ్ముతోనే ఇప్పుడు ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నది
- కాంగ్రెస్‌ను బొందపెడితేనే ములుగులో అభివృద్ధి
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- వెంకటాపూర్ మండలంలో ప్రచారం

వెంకటాపూర్, నవంబర్ 15 : గొత్తి కోయలను అభివృద్ధి చేస్తానని చెప్పి వివిధ దేశాల నుంచి తెచ్చిన నిధులను సీతక్క దోచుకున్నదని ములుగు బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని గుంటూరుపల్లి, రామంజపూర్, వెల్తుర్లపల్లి, నారయణగిరిపల్లి, గుర్రంపేట, పెర్కపల్లి, పెద్దాపూర్, సుబ్బక్కపల్లి, మల్లయ్యపల్లి తదితర గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొత్తి కోయల పేరు చెప్పి దోచుకోవడంతో పాటు ఛత్తీస్‌గఢ్‌లో వేల కోట్ల కాంట్రాక్టులు చేసి సంపాదించిన అవినీతి సొమ్ముతో సీతక్క ములుగు ఓటర్లను మభ్యపెట్టి గెలువాలని చూస్తున్నదన్నారు. తెలంగాణ రైతులను చులకనగా చూస్తూ రైతుబంధు అవసరం లేదంటున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాలన్నారు. ప్రజలు అధికార పార్టీ వైపే ఉంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధికి అడ్డుగోడగా ఉన్న కాంగ్రెస్‌ను బొంద పెట్టాలన్నారు. మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ అభివృద్ధి చేశారని గతంలో అసెంబ్లీ సాక్షిగా ధన్యావాదాలు చెప్పి, ఇప్పుడు వారు నిధులు మంజూరు చేయలేదని సీతక్క అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. వారి ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 20 ఏండ్లుగా రాజకీయంలో ఉన్న సీతక్క ములుగుకు చేసిందేమిటో చెప్పకుండా మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి వారికి తగిన బుద్ధి చెప్పాలని నాగజ్యోతి ప్రజలను కోరారు. ప్రచారంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, జడ్పీటీసీ గైరుద్రమదేవీ అశోక్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, గోపాల్‌రావు, సీనియర్ జిల్లా నాయకులు సూర్యనేని మురళీధర్‌రావు, మల్క రమేశ్, ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు పోరిక హర్జినాయక్, కూరెళ్ల రామచారి, సర్పంచ్ జగన్‌మోహన్‌రావు, ఎంపీటీసీ అశోక్, సీనియర్ నాయకులు అషాడపు దేవేందర్, చంటి భద్రయ్య, అంతటి రాము, రాజ్‌కుమార్, పుతిలీభాయ్ పాల్గొన్నారు.



వెల్తుర్లపల్లిలో కోలాటాలతో నాగజ్యోతికి స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రచారంలో బతుకమ్మ ఎత్తుకున్న 'బడే'